Regd. No. H. NL. 18.
50th Year of Publication · స్వర్ణోత్సవ సంవత్సరం
విడిప్రతి 50 పైసలు
శుక్రవారం 23-5-1980

శ్రీ వెంకటేశ్వర
ఫోటోస్టాట్
కాపీయింగ్ సెంటర్
స్టోన్‌హౌస్‌పేట - నెల్లూరు-2
జెరాక్స్ ఫోటోస్టాట్
డూప్లికేటింగ్
టైప్ : తెలుగు, ఇంగ్లీషు
ఫోన్ నెం : 2139
అన్నిరకములైన డాక్యుమెంట్లు, మార్కుల జాబితాలు, సైన్సులు మొదలగునవి కాపీలు ఇవ్వబడును.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు
సంపుటి 51 · సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి · సంచిక 21

రామా స్టీల్స్
(హోల్‌సేల్ ఇనుప వ్యాపారులు)
(బంకుకొట్లు - న్యూ హోటల్ వద్ద)
నెల్లూరు-3 ఫోన్ : 2017
రెసి. 2027
అన్నిరకముల ఇనుపసామానులు.
విక్రయించబడును.
మరియు మా అనుబంధ సంస్థ సౌత్ ఈస్ట్ కోల్ కంపెనీ ద్వారా రాక్షసి బొగ్గు (కోల్) కొఱకు మమ్ములను సంప్రదించండి

## బదలీ అయిన పి. డబ్ల్యు. డి. ఇంజనీర్ల దుస్సాహసం!

* పాత తేదులతో కుంభకోణం!
* నామినేషను, ఎస్టిమేషన్‌లు, బిల్లులు, చెక్కులు ఒకేరోజు!
* ఎస్. ఇ. సకాల జోక్యంతో దోపిడి నిరోధింపబడింది!
* ముడుపులు చెల్లించుకున్న కంట్రాక్టర్లు గోల పెడుతున్నారు!

✳ మా ప్రత్యేక విలేఖరి ✳

పి. డబ్ల్యు. డి. నెల్లూరు నార్త్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ ఆర్. నారాయణరెడ్డి సోమశిల మాడరనైజేషన్‌పదవికి బదలీ అయ్యారు. పోతూ పోతూ అందినంత మేరకు రెండుచేతులా జేబులు నింపుకొని పోవాలనుకున్నారేమో, నారాయణరెడ్డిగారు ఈవారం, పదిరోజుల్లో దాదాపు 8 లక్షల రూపాయల విలువగల పనులకు నామినేషన్లు యిచ్చేశారట.

పదిరోజుల క్రితం అనుకొంటాము, కరువు నివారణ పథకంక్రింద విడుదలయిన ఒరిజినల్ వర్క్స్ (కొత్తచెరువుల, కాలువల త్రవ్వకం) క్రింద నాలుగు లక్షలు నార్త్ డివిజన్‌కు కేటాయించారట. ఈలోగా బదలీ ఉత్తర్వులు వచ్చాయి. అందువల్ల నారాయణరెడ్డిగారు తనకు తెలిసిన చోటా కాంట్రాక్టర్లందర్నీ పిలిపించి, పని ఇస్తానని ఆశజూపి, అందరి దగ్గరా 'పర్సెంటేజ్' గుంజుతున్నాడట.

కరువు పనుల, ఒరిజినల్ వర్క్స్‌లో పని జరగకుండా బిలు మంజూరు చేయడం కుదరనందువల్లనేమో, ఈమొత్తం 8 లక్షల రూపాయలను 'మెయిన్‌టెనెన్స్' పనులక్రింద నామినేషన్లు ఇవ్వడం మొదలు పెట్టాడట. ఆత్మకూరు తాలూకా బట్టేపాడు, వాసిలి వగైరా చెరువుల, ఏంబ మూరు చెరువు, జనిసేనివల్లె ఫీడర్ ఛానల్ వంటి కాలువల మరమ్మత్తుల పేరిట దాదాపు 60 మందికి నామినేషన్లు ఇచ్చినట్లు పుస్తకంలో రాసేశాడట. కొందరికి నామినేషన్, ఎస్టిమేషన్, బిల్లు తయారీ.... ఈ పనులన్నీ ఒక్కరోజులోనే చేయించి పారేశాడట. ఈ తతంగమంతా వెనుక తేదీవేసి జరిపినట్లున్నారు.

ఈ పనులన్నీ ఆత్రంగా, ఆదరాబాదరాగా జరగడంవల్ల కాంట్రాక్టర్లందరూ

—కొరవ 7వ పేజీలో

రేపటినుండే క్లాసులు ప్రారంభం

**M.B., B.S., & B.Tech.,**

* M.B.B.S, B. Tech., ఎంట్రన్స్ పరీక్షలకు ఉన్నత ప్రమాణాలతో అత్యుత్తమ శిక్షణ యివ్వబడును. దూర ప్రాంతాలకు వెళ్ళే వ్యయప్రయాసాలు మీకు అవసరంలేదు.
* అనుభవజ్ఞులైన లెక్చరర్లచే సుదీర్ఘమైన కోచింగ్ యివ్వబడును.
* కోచింగ్ 24-5-80 తేది ప్రారంభమై ఎంట్రన్స్ పరీక్ష ముందు రోజు వరకు జరుగును.
* ఒకే బ్యాచికి 3 నెలలపాటు కోచింగ్ యివ్వగల సంస్థ మాది.
* ఒకే బ్యాచికి శ్రద్ధగా శిక్షణ యిచ్చి అధికశాతం ఫలితాన్ని సాధించడం మా ధ్యేయం.
* పెద్యూలు కులములు, తెగలవారికి "ఫీజు" కన్సెషన్.
* కొద్ది సీట్లు మాత్రమే! ఆలస్యం చేసి నిరాశచెందకండి.

శ్రీ వెంకటేశ్వర ఎంట్రన్స్
కోచింగ్ సెంటర్
ఎ. బి. యం. హైస్కూలు దగ్గర,
సుబేదారుపేట — నెల్లూరు-524001
ఫోన్ : 2212

సంప్రదించు వేళలు :— ఉదయం 8.30 నుండి 10.30
సాయంత్రం 4.00 నుండి 6.00



విశిష్టతకు సంకేతం
రోళ్ళు పగిలే రోహిణీ కార్తెలో
ఒళ్ళు జిల్‌మనే శీతల పానీయం

బాజల్
కోలా, ఆరంజి, లెమన్, పైనాపిల్, సోడా

కూల్ డ్రింక్స్ కుటుంబంలో
సాటిలేని మేటి పానీయం

నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు
బాలాజీ
బాట్లింగ్ కంపెని
నవలాకుతోట, మైపాడు రోడ్డు
నెల్లూరు — 524002
ఫోన్ : 1695 గ్రామ్స్ : బాజల్

Sip, Sip
Hurray!




Ba-jal
Cola Pineapple
Orange Lemon
Soda

# నెల్లూరులో టెలిఫోన్ల స్థితి మరీ దారుణం!

నెల్లూరులో టెలిఫోన్ల పరిస్థితి మరీ దారుణంగావుంది. వీటివల్ల పనిభంగమవుతున్నది, ప్రాణం విసిగిపోతున్నది; నెల్లూరులో టెలిఫోన్ పెట్టుకోవడం ఒక నేరమా, ఒకశాపమా, ఒకశిక్ష అనిపిస్తున్నది. ఇదిఒక సౌకర్యంకాదు, ప్రజలను ముప్పతిప్పలుపెడుతున్న ముదనష్టం అనిపిస్తున్నది.

ఎన్నియినా అడగండి, ఎన్నిసార్లయినా

**సింహపురి సమస్యలు**

అడగండి, ఎంతగానైనా తిట్టండి, అధికారులు ఎంతమాటలయినా అనండి ఆ శాఖకు సిగ్గుఎగ్గు వున్నట్లులేదు. లేకుంటే ఎన్నిసార్లు వ్రాస్తున్నాము. ఎందరు ఎన్ని ప్రకటనలుచేస్తున్నారు. పరిస్థితిలో ఏమాత్రం మార్పులేదంటే ఏమనుకోవాలి? మొన్న అధికారుకు పార్లమెంటు సభ్యుడు శ్రీ పి. పెంచలయ్య గట్టిగా ఒకప్రకటన కూడాచేశారు. అధికార్లకు చీమకుట్టినట్లు కూడాలేదు. ఒకవైపు చార్జీలు పెరుగుతూ, భరించలేనంతగా బిల్లులు నెత్తినపడుతూ, ఇంకోవైపు అధ్వాన్నపు సర్వీస్‌ను అనుభవించడం ఎంతే కాంత సహనమూర్తికైనా సాధ్యమయ్యేపనికాదు. నెల్లూరులో టెలిఫోన్ వినియోగదార్లు ఈనాడు ఎంతగా విసిగి వేసారిపోయివున్నారంటే, ఎవరైనా పిలుపునిస్తే సత్యాగ్రహానికి ముందుకురికేట్లున్నారు.

నెల్లూరుటవున్‌లో ప్రస్తుతం 2280 ఫోన్లువున్నాయి; ఈసంఖ్య ఇంకా పెరుగుతూనేవుంది. ఆటోమేటిక్ ఎక్ఛేంజి అయితేతప్ప మాన్యువల్ ఎక్ఛేంజి ఇన్నిఫోన్లను నిర్వహించడం దుస్సాధ్యంఅంటారు. బహుశా దేశంలోని మాన్యువల్ ఎక్ఛేంజిలలో నెల్లూరుదే పెద్దదేమోననికూడా అంటారు. అందువల్లనే ఈ దుస్థితి అంటారు. ఫోన్లసంఖ్య ఇంతగా పెరిగిపోయిందాకా ఆటోమేటిక్ ఎక్ఛేంజి ఎందుకు ఏర్పాటుచేయకుండా వుండాలి? ప్రజలమీద దయతో, సేవాభావంతో, చేతినష్టంతో పనిచేసేదికాదు టెలిఫోన్‌శాఖ లాభాపేక్షతో పనిచేసేది కాకపోయినా, మంచిలాభాలను ఆర్జించిపెట్టేశాఖ. అటువంటిశాఖ టెలిఫోన్‌దార్ల నుండి గుంజేడబ్బుకు తగినసౌకర్యాలయినా కల్పించబనిలేదా? సౌకర్యాలు పెంచినా లేకున్నా తమకొచ్చే ఆదాయం వస్తుందనే ప్రయివేటువ్యాపారస్తునిదృష్టితో

—కొరవ 11వ పేజీలో

**శ్రీ శివా కాన్వెంట్**

ఇంగ్లీషు మీడియం

బృందావనం - నెల్లూరు

ప్రథమసంవత్సరం పూర్తిచేసుకొని ద్వితీయ సంవత్సరంలోకి అడుగిడుతున్నారు. LKG, UKG క్లాసులతో సుశిక్షితులైన ఉపాధ్యాయులచే శిక్షణ యివ్వబడును.

తే 2-6-80 ది నుండి క్లాసులు ప్రారంభం

కె. విమల B.A.B.L. కరెస్పాండెంట్

కె. విశాలక్ష్మమ్మ ప్రొప్రయిటరు

ఫోన్ : 1212


Sumeet®

గృహిణులపాలిటి వరప్రసాదం

సుమీత్ - ర్యాలిస్

మెకామ్ - విలైట్

మిక్సర్సు కం గ్రైండర్సు



సేల్సు అండ్ సర్వీసు

బాబు ఎలక్ట్రానిక్స్

కాపువీధి - నెల్లూరు.



ఆంధ్ర బాదర జట్టుతో పరిచయం చేసుకొంటున్న కలెక్టరు ఎస్. వి. ప్రసాద్, చివర్న ఎ. రామనారాయణరెడ్డి.

# బాస్కెట్‌బాల్ పోటీలు అపూర్వంగా జరిగాయి

నె. జి. బాస్కెట్‌బాల్ సంఘం 14 నుంచి 18 తేది దాకా వి. ఆర్. హైస్కూలు గ్రౌండ్స్‌లో దక్షిణమండలం బాస్కెట్‌బాల్ పోటీలు నిర్వహించింది. ఎక్కడో మద్రాసు, కొచ్చిన్, హైదరాబాదు వంటి మహానగరాలలో జరిగే పోటీలు యివి. నెల్లూరు వంటి చిన్నపట్టణంలో జరుగుతాయని కలకూడా కనకూడని అరుదైన ఆటలపోటీలు యివి మామూలుగా, మద్రాసీయులు 'అరవగోల' చేసైనా సరే, ఏటా, కనీసం ఏడాదిమార్చి ఏడాది ఈ పోటీలను తమరాష్ట్రానికి తన్నుకపోతుంటారు. అంతటి ప్రతిష్టాకరమైన ఆటల పోటీలను 'నె జి బా స' నెల్లూరుకు తీసుకవచ్చింది. ఇదొకటే లేవడంకాదు. ఏ రాష్ట్రానికీ ఏనగర క్రీడామండలులకు తీసిపోనంతటి పకడ్బందీగా నిర్వహించింది. సంఘం అధ్యక్షుడు శ్రీ ఆనం రామనారాయణరెడ్డి చురుకైన యువకుడు: ఆయన ఆధ్వర్యంవల్లనే ఈ పోటీలు ఒక 'ఆటల తిరునాళ్ళ'గా జరిగాయి. అందుకు ఆయన్ను అభినందించాలి.

14 తేది సాయంత్రం, జిల్లా కలెక్టరు శ్రీ ఎస్. వి. ప్రసాద్ పోటీలు ప్రారంభించారు. సభను ఎ. ఎస్. పి. శ్రీ ఎం. భాస్కరయ్య అధ్యక్షించారు. శ్రీ ఎ.రామనారాయణరెడ్డి పతాకావిష్కరణ: సంఘం కార్యదర్శి శ్రీ వసుపులేటి రామమూర్తి వందనాలు చెప్పారు.

ఈ పోటీలలో పురుషుల తరపున ఆంధ్ర, తమిళనాడు, కేరళ, కర్ణాటక జట్లు, జూనియర్ బాలురతరపున ఆంధ్ర, తమిళనాడు, పాండిచ్చేరి జట్లు పాల్గొన్నాయి.

తొలితగా ఆంధ్ర, పాండిచ్చేరి జూనియర్ బాలుర పోటీ. మన జట్టు ముందు, పాండిచ్చేరి బాలురు వెలవెల పోయారు. 95-53 స్కోరుతో ఆంధ్ర జట్టు ప్రారంభపు ఆటను గెల్చుకున్నది.

ఆరోజుకిది ఒక్కటే ఆట. తక్కిన నాలుగురోజులలోనూ వచ్చిన జట్లన్నీ లీగ్ పద్ధతిలో పోటీల్లోపాల్గొన్నాయి. పురుషుల జట్లలో తమిళనాడు, కర్ణాటక మిగతా జట్లనన్నింటినీ ఓడించి ఫైనల్స్‌కు చేరుకున్నాయి. ఆంధ్ర జట్టు కేరళను ఓడించి మూడవస్థానం పొందింది.

18 తేది సాయంత్రం జరిగిన ఫైనల్స్‌లో తమిళనాడు, కర్ణాటక జట్లు పోటాపోటీగా ఆడాయి. ఆట జరిగినంత


**నెల్లూరులో అంతర్రాష్ట్ర క్రీడలు**

సేపూ ప్రేక్షకులే ఊపిరిసలపని ఉత్కంఠతో ఎదురుచూశారంటే ఇక పోటీలు ఎంత తీవ్రంగా జరిగిందీ ఊహించుకోవచ్చు. మామూలుగా ఆట ముగిసే సమయానికి రెండుజట్లూ దెరిసమానంగా (69) స్కోరుచేశాయి. అందువల్ల ఆటగడువును ఐదునిమిషాలు పొడిగించారు. అప్పుడు కూడా స్కోరు (78) ఒకటే అయింది. తర్వాత మాత్రం తమిళనాడు కర్ణాటకమీద 8 పాయింట్లు ఎక్కువ స్కోరు చేయగలిగింది. తమిళనాడు జట్టు ఈ ట్రోఫీని గెల్చుకోవడం వరుసగా యిది నాలుగవ సారి.

....కొరవ 11వ పేజీలో

విద్యుత్ వినియోగదారుల నమ్మకమైన మన్నికగల పవర్-కెపాసిటర్

NEW BIJLI POWER CAPACITORS



INDUR CAPACITORS MFG. CO.
ARMOOR-503224

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీబోర్డు వారిచే ఆమోదించబడినది.

నెల్లూరు, చిత్తూరు, కడప జిల్లాలకు పంపిణీదారులు—

మెసర్సు జయలక్ష్మి ట్రేడర్సు, 16/1151, గాంధీనగర్,

నం. 11, జలగం వెంగళరావు మునిసిపల్ బిల్డింగ్సు, నెల్లూరు-524001

